విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 7 ఫిబ్రవరి 2024 8పేజీలు

---- వైసిపి ప్రభుత్వం ----

ప్రజలకు శాపంగా మారింది

వైసిపి పాలకులే సమస్యగా మారారు : గంగాధర్ నెల్లూరు రా.. కదలిరా... సభలో చంద్రబాబు

విశాలాంధ్ర- చిత్తూరు/ వెదురుకుప్పం: వైసిపి ప్రభుత్వం ప్రజలకు శాపంగా మారిందని, వైసిపి పాలకులే సమస్యగా మారారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చెప్పారు. మంగళవారం చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో జరిగిన రా కదలిరా సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే రా కదలిరా కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో పలు సంస్కరణలు చేపట్టి సంపద పెరిగే విధంగా అనేక కార్యక్రమాలు చేపడితే నేడు అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ సంపదను దోచుకుని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. పేదరికం లేని సమాజమే నా సంకల్పమని ఇందుకు వచ్చే ఎన్నికల్లో ఈ అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నేడు రాష్ట్ర ప్రజలందరూ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాతియుగం పోవాలి స్వర్ణ యుగం రావాలన్న దృక్పథంతో ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీల గెలుపును ఎవరు ఆపలేరని, ఈ విషయం తెలుసుకున్న జగన్ మానసిక ఆందోళనలో ఉన్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కితే జగన్ మైండ్ బ్లాక్ కావాలన్నారు. టిడిపి వస్తే వాలంటీర్లను తొలగిస్తామని పుకార్లు పుట్టిస్తున్నారని అయితే ప్రజలకు మంచి చేసే వారి పట్ల టిడిపి ఎప్పుడు అభ్యంతరం చెప్పదని ,అయితే వాలంటీర్లు రాజకీయాలు చేస్తే సహించే ప్రసక్తి లేదన్నారు . జగన్ మార్క్ ను ప్రజలు గమనించాలని ,9సార్లు కరెంటు చార్జిలు పెంచి ప్రజలపై 64 వేల కోట్లు భారం వేశారని ఆరోపించారు . టిడిపి అధికారంలోకి వస్తే కోతలులేని నాణ్యమైన కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారు . రాష్ట్రంలో నేడు వైసీపీ నేతలు ప్రకృతి వనరులను కూడా దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు . నిరుద్యోగ యువతను నట్టేట ముంచి ఎన్నికల సమయంలో లబ్ధి పొందడానికి ఉత్తిత్తి డిఎస్సి తో నిరుద్యోగులను దగా చేస్తున్నట్టు చెప్పారు. టిడిపి హయంలో 11 సార్లు డీఎస్సీ ద్వారా1.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించమన్నారు. దళితున్ని వైసిపి నేతలు హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే, దళిత నేతను ఏకంగా లోక్సభ స్పీకర్ చేసిన ఘనత టిడిపి దే నని చెప్పారు.

2లో

ప్రసూతి మరణాలపై చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ : ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసూతి మరణాలు జరగకుండా చూడాలని, అన్ని ఆసుపత్రుల్లో ప్రసవ సమయంలో తప్పనిసరి డెలివరీ ప్రోటోకాల్ పాటించాలని,ప్రసూతి మరణాలకు బాధ్యులుగా తేలితే చర్యలు తప్పవు అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో జరిగిన ప్రసూతి మరణాలపై సంబంధిత కుటుంబ సభ్యులతో, చికిత్స అందిందించిన డాక్టర్లు , అంగన్ వాడి, ఎ.ఎన్.ఎం. ఆశాలతో జిల్లా కలెక్టర్ మరియు మెటర్నల్ డెత్ సర్వేలన్స్ రెస్పాన్స్ కమిటి అధ్యక్షులు డా.జి. లక్ష్మీ శ అధ్యక్షతన ఆడిట్ నిర్వహణ జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నపాటి పొరపాటుకు తావులేకుండా ప్రసవ సమయంలో నియమావళి మేరకు వైద్యపరీక్షలు జరిపి తల్లి, బిడ్డ క్షేమానికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ప్రభుత్వ, ప్రవేటు ఆసుపత్రులల్లో జరిగే మాతృ మరణాల పై సంబందిత బంధువులు వివరణ పరిగణలోకి తీసుకుంటామని , నిర్లక్ష్యం వహించిన వారిపై తప్పనిసరి చర్యలు ఉంటాయని అన్నారు. గర్భవతి నుండి ఆమె ఆరోగ్యం కోసం అంగన్వాడి పోషకాహారం అందించడం, ఎ.ఎన్.ఎం. ప్రతినెల ఆసుపత్రికి తీసుకువెళ్ళి పరీక్షలు నిర్వహించి అనీమియా వంటివి లేకుండా చూడటం, ఆశాలు వారు సరైన సమయానికి చికిత్స పొందుతున్నారా లేదా చూడాలని అన్నారు. ఒక మరణం జరిగితే ఆశా నుండి ప్రసవ సమయంలో వున్న డాక్టర్ వరకు భాద్యత వహించాల్సి వుంటుందని , నిర్యక్ష్యంకు తావు ఇవ్వరని, ఇది వారి ప్రాణానికి సంబంధించిన అంశం అనేది గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసూతి ప్రోటోకాల్ మేరకు అన్ని వసతులు, డాక్టర్లు అందుబాటులో వుండాలని అన్నారు. ప్రవేట్ ఆసుపత్రుల్లో ప్రసవ సమయంలో ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వ హై రిస్క్ టీం కు సమాచారం అందించాలని సూచించారు. మరణించిన వారి బంధువుల అభిప్రాయం మేరకు ఎవరి వద్ద తప్పు జరిగింది? అంగన్ వాడిల నుండి పౌష్టికాహారం అందకనా ? ఎ.ఎన్.ఎం. ప్రతినెలా సరైన సూచనలు ఇవ్వకనా? డ్యూటీ డాక్టర్లు, ప్రసవ సమయంలో వున్నా డాక్టర్లు సరైన చికిత్స ఇవ్వకనా? అనేవి రికార్డులతో పరిశీలించి చర్యలు తీసుకోనున్నామని అన్నారు. ఆగస్ట్ 23 నుండి నవంబర్ 23 మరణించిన 4 శిశు మరణాలకు, నవంబర్ మాసంలో 2 మాతృ మరణాలకు చెందిన బందువుల స్టేట్ మెంట్ ను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యం జీరో మరణాలని అన్నారు. అంగన్ వాడి లు, ఎ.ఎన్.ఎం.లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్యం, సౌకర్యాలను పేదలకు వివరించాలని, అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని, వారికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. గర్భవతులు ఆరోగ్యంగా వున్నా నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్యసేవలు పొందాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి

2లో

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు

అన్ని విధాలా చర్యలు చేపడుతున్నాం

:కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ

విశాలాంధ్ర - తిరుపతి : ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఈ ఆర్ ఓ లతో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 తుది జాబితా అభ్యంతరాలపై మరియు ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు సుమోటో గా ఓటర్లను తొలగించరాదని, ఎలక్టోరల్ అభ్యర్థన మేరకు ప్రచురితమైన తుది జాబితాలో ఈఆర్ఓ లు జిల్లా ఎన్నికల అధికారి అనుమతి తో మాత్రమే తొలగించాల్సి ఉంటుందని, తొలగింపులు ఒక నియోజక వర్గంలో 0.1 శాతం కు మించి తొలగించాల్సి ఉంటే సిఈఓ గారి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పని సరి అని తెలిపారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ లో భాగంగా ఈవిఎం డేమాన్స్ట్రేషన్ ఏర్పాట్లు చేశామని తెలిపారు. కౌంటింగ్ సెంటర్ గా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశీలనలో ఉందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ సూచనలు మేరకు డిఆర్ఓ పెంచల కిషోర్ రాజకీయ ప్రతిని ధులకు తుది ఓటర్ జాబితా ప్రచురణపై క్లైంలు మరియు అభ్యంత రాలు, ఫార్మ్ 6, 7,8, అనామలీలు, జంక్ క్యారాక్టర్లు తదితరాలపై వివరించారు.ఈ సమావేశంలో ఈ ఆర్ ఓ అదితి సింగ్, కిరణ్ కుమార్, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, కోదండ రామిరెడ్డి, రామ్మోహన్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మొబైల్ పే విధానంలో

బ్రేక్ దర్శనం టిక్కెట్లు

- ఎంబిసి-34కు వెళ్లాల్సిన అవసరం లేకుండా టికెట్ ప్రింట్ తీసుకోవచ్చు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారి దర్శనం కోసం విచక్షణ కోటాలో కేటాయించే బ్రేక్ దర్శనం టికెట్లు పొందే భక్తుల సౌకర్యార్థం టీటీడీ నూతనంగా ఎస్ఎంఎస్ పే విధానాన్ని ప్రవేశపెట్టింది. ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి టీటీడీ ఈ విధానాన్ని అమలుచేస్తోంది. నూతన విధానంలో ఎస్ఎంఎస్ ద్వారా పే లింక్ ను పంపుతారు. భక్తులు ఆ లింక్ పైన క్లిక్ చేసి యుపిఐ లేదా క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు ద్వారా ఆన్లైన్ లో సొమ్ము చెల్లించి ఎంబీసీ-34 కౌంటర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా బ్రేక్ దర్శన టికెట్లు ప్రింట్ తీసుకోవచ్చు. ఇప్పటికే ఆఫ్లైన్‌లో సిఆర్ఓలో లక్కీడిప్ ద్వారా ఆర్జిత సేవాటికెట్లు పొందుతున్న భక్తులకు ఈ విధానం అమలు చేస్తున్నారు.

స్మగ్లర్ల వాహనం ఢీ కొని

టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ మృతి

రూ. 30 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం

- ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

7 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం

విశాలాంధ్ర - తిరుపతి : ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకునే క్రమం లో స్మగ్లర్ల వాహనం ఢీ కొని కానిస్టేబుల్ గణేష్ (32) మృతి చెందినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణా రావు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. టాస్క్ ఫోర్స్ కు అందిన సమాచారం మేరకు ఆర్ ఎస్ ఐ విశ్వనాథ్, వినోద్ టీమ్ లు సోమవారం రాత్రి అన్నమయ్య జిల్లా కే వి పురం సుండుపల్లి మార్గంలో తనిఖీలు నిర్వహించారు. స్మగ్లర్లు వస్తారనే సమాచారం ఉండటంతో గుండ్రేవారిపల్లి ప్రాంతంలో మాటు వేశారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో స్విఫ్ట్ వాహనం రాగా దానిని సిబ్బంది అడ్డుకునే ప్రయత్నం చేశారు. స్మగ్లర్లు కారు ఆపకుండా వేగం పెంచి తప్పించుకునే

2లో

ప్రజలకు శాపంగా మారింది

(మొదటి పేజీ తరువాయి) సామాజిక న్యాయం పాటించింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానవల్ల అనేక పరిశ్రమలు పక్క రాష్ట్రాల కు తరలిపోగా మరికొన్ని మూతపడ్డాయని దీనివల్ల అనేకమంది యువత నష్టపోయారన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలకు బతుకు భారంగా మారిందన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల ను సైతం అపవిత్రం చేస్తున్నట్లు చెప్పారు . టిడిపి జనసేన ఆధ్వర్యంలో ఏర్పడే ప్రభుత్వంలో ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 ఆర్థిక అభివృద్ధి కల్పిస్తామని, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని, తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకు 15000 అందించడంతోపాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని, ప్రతి రైతుకు 20 వేలు ఆర్థిక సాయం అందించడంతోపాటు సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి పాలనలో ప్రతి స్కీము ఒక స్కామ్ గా మరిందన్నారు. నేడు రాష్ట్రంలో ఇసుక ఎర్ర మట్టి ఇతర పకృతి వనరులను దోచుకోవడమే పాలకులకు దినచర్యగా మారిందన్నారు . ఎర్రచందనం స్మగ్లింగ్ కు అడ్డు అదుపు లేకపోయిందని, ఉమ్మడి చిత్తూరు జిల్లా కేవీ పల్లి లో ఎర్రచందనం స్మగ్లింగ్ వానాలను అడ్డుకున్న కానిస్టేబుల్ ను వాహనాలతో ఢీ కొట్టి చంపేశారని ఇది చాలా దారుణం అన్నారు. పోలీసులు కూడా రక్షణ లేని పరిస్థితి నెలకొందన్నారు. ఏదో విధంగా దొంగ ఓట్లతో తిరిగి అధికారంలోకి రావాలని వైసిపి ప్రయత్నిస్తున్నదని దీని టిడిపి కార్యకర్తలు అడ్డుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి జనసేన నేతలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రసూతి మరణాలపై చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)ఎంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయింపుతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆధునిక సదుపాయాల కల్పనతో, వైద్య ఆరోగ్య సిబ్బంది, స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు చేసిందని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, జగనన్న సురక్ష వంటి కార్యక్రమాల రూపకల్పనతో ప్రజారోగ్యానికి కట్టుబడి ఉందని, ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అంతే కాకుండా బాల్య వివాహాలు జరగకుండా ఎప్పటికప్పుడు గ్రామంలో నిఘా ఉంచాలని, ఎస్సీ ఎస్టీ కాలనీలు, గిరిజన ప్రాంతాలు, అక్షరాస్యత తక్కువ ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అంగన్వాడీ, మహిళా పోలీస్, ఆశా లు తదితరులు చైతన్యవంతులను చేయాలని, బాల్య వివాహాలు జరిపే వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమీక్షలో కమిటీ కన్వీనర్ మరియు జిల్లా వైద్య అధికారి డా.శ్రీహరి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, డిసిహెచ్ఎస్ ఆనంద రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని జయలక్ష్మి, డిపిఎంఓ శ్రీనివాసరావు, అదనపు డిఎంహెచ్ఓ అరుణ సులోచన, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ పార్థ సారధి, జిల్లా సర్వైవలేన్స్ అధికారిని తేజేశ్వరి ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ మృతి

(మొదటి పేజీ తరువాయి) ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వాహనాన్ని ఆపుదామని ప్రయత్నించిన గణేష్ గుద్ది వేగంగా వెళ్లి ఒక పల్లపు ప్రదేశంలో వాహనం వెళ్లి ఆగిపోయింది. టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. దీంతో కారులో నుంచి దూకి డ్రైవర్ సహా ముగ్గురు పారిపోగా, ఇద్దరిని పట్టుకున్నారు. వీరిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. పారిపోయిన వారికోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. కారులో లభించిన 7 దుంగలను, కారును స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన గణేష్ ను పీలేరు ఆసుపత్రికి తరలించగా ఆయన అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రిలో వైద్యులు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్పీలు కృష్ణారావు, శ్రీనివాస్ చేరుకుని పతిస్థితి సమీక్షించారు. ఆసుపత్రికి చేరుకుని గణేష్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది ఆసుపత్రికి చేరుకుని గణేష్ భౌతిక కాయానికి అంజలి ఘటించారు.రూ. 30 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం గణేష్ మృతి పట్ల సీఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గణేష్ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. రూ. 30లక్షలు ప్రభుత్వం నుంచి ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.

టీటీడీ ఆలయాల అర్చకులకు పునశ్చరణ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు శ్రీ వేంకటేశ్వర ఉద్యోగుల శిక్షణ సంస్థ(శ్వేత) ఆధ్వర్యంలో మూడు రోజుల పునశ్చరణ తరగతులు మంగళవారం తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఎస్వీ వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ఆగమాలు సాక్షాత్తు భగవంతుడు ఉపదేశించినవని, అలాంటి ఆగమాల్లో పేర్కొన్న విధంగా ఆలయాల్లో సంప్రదాయబద్ధంగా అర్చకత్వం చేయాలని కోరారు. ఇలాంటి పునశ్చరణ తరగతులు అర్చక వ్యవస్థ పటిష్టానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. శ్వేత సంచాలకులు భూమన్ మాట్లాడుతూ ఇలాంటి పునశ్చరణ తరగతుల ద్వారా అర్చకులు పాండిత్యాన్ని సంపాదించవచ్చన్నారు. వైఖానస ఆగమంలోని నిగూఢమైన విషయాలను తెలుసుకుని భక్తులు సంతృప్తి చెందేలా అర్చకత్వం చేయాలని కోరారు. ఈ తరగతుల్లో ఆరోగ్య సూత్రాలపై కూడా శిక్షణ ఇస్తామన్నారు. పాంచరాత్ర, శైవాగమ అర్చకులకు కూడా పునశ్చరణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ పూజా కైంకర్యాలు నిష్టతో ఎలా చేయాలనే విషయాలను తెలియజేశారు. కట్టు, బొట్టు సంప్రదాయాలను పాటించి అర్చకులు సమాజంలో ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఇలాంటి పునశ్చరణ తరగతుల ద్వారా అర్చకుల నైపుణ్యం మరింత పెరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ వైఖానస ఆగమ సలహాదారు శ్రీ పి.సీతారామాచార్యులు, టీటీడీ ఆలయాల వైఖానస అర్చకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో ఘనంగా యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2024

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గాను యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2024ను మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి చేతుల మీదుగా జాతీయ పతాకం, పాఠశాల క్రీడా పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ప్రిన్సిపల్ చేతుల మీదుగా స్పోర్ట్స్ టార్చ్‌ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన మాస్ డ్రిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి మాట్లాడుతూ క్రీడలలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం వలన వారి శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. అవగాహన విద్యార్థులలో కలిగించడం కోసమే ఈ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2024ను నిర్వహిస్తున్నట్లు ఎజిఎం సురేష్ తెలియజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బాలాజీ, డీన్ సుబ్రమణ్యం, ఇన్‌ఛార్జి కల్పన, పిఇటి మేఘన, ఎఓ సురేష్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిబంధనలు పాటించని షాప్‌లను మూయించండి : కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం పాటించని షాపులను మూయించండని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ హెచ్చరికలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం ఉదయం ఐదు గంటల నుండి మస్టర్ పాయింట్ల వద్ద పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ వివరాలను, కొన్ని ఏరియాల్లో పరిశుధ్యం, కొన్ని దుఖాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. తిరుపతి నగరంలోని 42, 44 మస్టర్ పాయింట్ల వద్ద హాజరు పట్టికను కమిషనర్ పరిశీలించడం జరిగింది. ఫిష్ మార్కెట్ నుండి లీలామహల్ సర్కిల్, అక్కడి నుండి కపిలతీర్థం వరకు, అక్కడి నుండి అలిపిరి వరకు పరిశిరాలను పరిశీలించారు. స్కావెంజర్స్ కాలనీ వద్ద వున్న జంతు కళేబారాసాలను పరిశీలిస్తూ అక్కడి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. కపిలతీర్థం రోడ్డులో అలిపిరి పోలిస్టేషన్ ప్రక్కన వున్న కూల్ డ్రింక్ షాప్ లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న ప్లాస్టిక్ వాడకంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ షాపును సీజ్ చేయమని ఆదేశాలు జారీ చేసారు. అదేవిధంగా కొన్ని షాపుల ముందు గ్లాసులు, చెత్త వ్యర్ధలు వుండడంతో వారి చేతనే వాటిని శుభ్రపరచడం జరిగింది. కొన్ని దుఖాణాలను పరిశీలిస్తూ సింగిల్ యూజ్ నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అమ్మినా, ఉపయోగించిన జరిమానాలతో బాటు తగు చట్టబద్ద చర్యలు తీసుకుంటామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచెయ్య పాల్గొన్నారు.

జీడి నెల్లూరులో రా కదలిరా కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో టిడిపి నాయకులు



విశాలాంధ్ర - కార్వేటి నగరం : కార్వేటినగరం మండలం నుంచి జీడి నెల్లూరు మండలంలో జరిగే రా కదలిరా సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో అత్యధిక సంఖ్యలో టిడిపి నాయకులు బయలుదేరి వెళ్లారు. టిడిపి సీనియర్ నాయకుడు వాసుదేవ రెడ్డి, మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వములో ప్రజలంతా విసిగిపోయారని రానున్న 2024 న ఎన్నికలలో. టిడిపి జనసేన అధికారంలోకి రావడం తధ్యమని దర్శనం చెప్పారు.అదేవిధంగా జీడి నెల్లూరులో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర్ రాజు, బీసీ సంఘ అధ్యక్షుడు రవి యాదవ్, బీగాల రమేష్, మాజీ ఎంపిటిసి మోహన్, హేమంత్ రెడ్డి, రాము, దాసరి గణేష్, కుప్పారెడ్డి, ధనంజ యరాజు, సోమశేఖర్ యాదవ్, నౌషాద్, చందాని, దామోదరం, రవిరాజు, మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు, చంద్రమౌళి రెడ్డిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందాం

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి పిలుపునిచ్చారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమె శ్రీకాళహస్తి మండలం కుంటిపూడి, రామానుజపల్లి గ్రామాల్లో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో తాము పడుతున్న బాధలు వారు వివరించారు. ఈ సందర్భంగా రిషితారెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి కావాలో లేక అరాచకం కావాలో రాబోయే ఎన్నికల్లో ప్రజలే తేల్చుకోవాలన్నారు. అభివృద్ధి కావాలంటే టీడీపీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్య నాయుడు, యూనిట్ ఇంచార్జి రవిల్ల రమేష్, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, రాంబాబు నాయుడు, పాపి రెడ్డి, రవీంద్రనాథరెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాఘవులు, శివ తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తి నాయుడు మృతికి మాజీ మంత్రి సంతాపం

విశాలాంధ్ర -పలమనేరు : పలమనేరు మండలం సముద్రపల్లికి చెందిన సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు మృతికి మాజీ మంత్రి అమరనాథ రెడ్డి సంతాపాన్ని తెలియజేసారు. అనారోగ్యం తో బాధపడుతూ సోమవారం సాయంత్రం రామూర్తి నాయుడు మృతి చెందారు. దీంతో స్థానిక టీడీపీ నేతలతో మాజీ మంత్రి కలసి వెళ్ళి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబీకులను ఆయన పరామర్శించి తన సానుభూతిని వ్యక్తపరిచారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు బాలాజీ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, చలపతి, రాజేష్ తదితరులు ఉన్నారు.

చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించిన పులివర్తి నాని

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం దామలచెరువు గ్రామపంచాయతీ ఊటు వంక గ్రామంలో సోమవారం ఈతకు వెళ్లి మృతి చెందిన ముగ్గురు చిన్నారుల తల్లిదండ్రులను మంగళవారం చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పులివర్తి నాని పరామర్శించారు. చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయాన్ని తెలుసుకున్న పులివర్తి నాని మంగళవారం ఉదయం హాస్పిటల్ వద్దకు వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులు , వారి బంధువులతో మాట్లాడారు ప్రమాదఘటన కు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటన చాలా బాధాకరమని అభం, శుభం ఎరుగని ముక్కుపచ్చలారని చిన్నారులు మృతి చెందడం చూస్తుంటే చాలా బాధ వేస్తుందన్నారు. వారి తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను తరలించడానికి అంబులెన్స్ ను ఏర్పాటు చేశారు.

మోహిత్ రెడ్డిని గజమాలతో సన్మానించిన విద్యార్థి విభాగం అధ్యక్షుడు సూరి

విశాలాంధ్ర - చంద్రగిరి: స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు సూరి గజమాలతో సన్మానించారు. చంద్రగిరి మండలం డోర్న కంబల పంచా యతీలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో పాల్గొన్న తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గజమాలతో సన్మానించారు. రానున్న సాధారణ ఎన్నికల్లో మండల విద్యార్థి విభాగం సైనికుల వలె కృషిచేసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. మునిచంద్ర వెంకటయ్య శివ కిరణ్ అనిల్ భాను ప్రకాష్ రామ్ చరణ్ లు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం నారాయణస్వామిని విమర్శించే స్థాయి మీకు లేదు

విశాలాంధ్ర - కార్వేటినగరం : డిప్యూటీ సీఎం నారాయణస్వామిని విమర్శించే స్థాయి రమేష్ కి లేదని సర్పంచ్ ఆదం,వైసిపి నాయకులు శేషాద్రి వెంకటరత్నం అన్నారు.మంగళవారం కార్వేటినగరంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నారాయణస్వామి ధర్మాన పాదిరికుప్పంకు రమేష్ వాళ్ల నాన్న సర్పంచ్ అయ్యారని అంతకుముందు సర్పంచ్గా రమేష్ ఓడిపోయారని గుర్తు చేశారు. మంత్రి నారాయణస్వామి చిన్న అవినీతి చెయ్యని మంత్రిగా పేరు తెచ్చుకున్నారని హితువు పలికారు. నారాయణస్వామి ధర్మాన క్లాస్ వన్ కాంటాక్ట్ అయ్యారని గుర్తుపెట్టుకుని మాట్లాడాలన్నారు.నియోజకవర్గంలో ఎన్నో కోట్లతో అభివృద్ధి చేశారని మరల నారాయణస్వామిని ప్రజలు 50 వేల ఓట్లు మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. నారాయణస్వామిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. టిడిపిని ఒక నారాయణస్వామి వల్లే అవుతుందని సర్పంచ్ సుందర్రాజు పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసేవాళ్లు ఎంపిటిసిలు కూడా మంత్రిని విమర్శించే స్థాయి ఎక్కడిదని ప్రశ్నించారు. నోరును అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. మంత్రి పేరు చెప్పి కోట్లు రూపాయలు సంపాదిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈసమావేశంలో వైసిపి నాయకుడు వెంకటస్వామి,యు. శ్రీనివాసులు, హమీద్, శేఖర్, దాము,గోపీనాథ్, జేజేలు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఎ.రంగంపేట పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రతి గడపలో వైయస్సార్సిపి ప్రవేశపెట్టి అమలపరుస్తున్న సంక్షేమ జాబితాను అందిస్తూ అభివృద్ధి పనులను వివరిస్తూ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ముందుకు సాగారు. స్థానిక ప్రజలతో మమేకమై యోగక్షేమాలు అడుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి గడపలో హారతి పట్టి మహిళలు సాదరంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకుని తప్పకుండా మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తామని గ్రామస్థులు మాట ఇచ్చారు.

ఎస్వీయూ పరీక్షల విభాగాధికారులతో విసి సమీక్ష

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పరీక్షల విభాగంతో ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి ఈ రోజు 11 గంటలకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సంబంధిత విభాగ అధికారులకు సమయపాలన పాటించాలని దిశానిర్దేశం చేశారు. పరీక్షల విభాగంపై వస్తున్న విమర్శలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ప్రశ్నాపత్రాల మూల్యాంకనం, ఫలితాల విడుదల జాప్యానికి కారణాలను తెలుసుకుని,పరీక్ష జరిగిన రెండు నెలల్లో ఫలితాలు, మార్కుల జాబితాలతో సహా విద్యార్థులకు అందాలని ఆదేశించారు .పరీక్షల విభాగంలో సర్టిఫికేట్లకోసం విద్యార్థులు పడిగాపులు కాస్తున్నారని, ఎవరి సీటు దగ్గర పాత తేదీలతో మార్కుల జాబితాలు, ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికేట్లు కనిపించ కూడదని ,సర్టిఫికేట్ ఇవ్వడంలో కావాలని జాప్యం చేసినట్లుగా తన దృష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు. విద్యార్థులకు సహకరిస్తూ, స్నేహభావంతో త్వరితగతిన పనులు చేయాలని,అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ సమీక్షాసమావేశంలో పరీక్షల డీన్ ఆచార్య కిశోర్ , పరీక్షల నియంత్రణాధికారి దామ్లానాయక్, పరీక్షల విభాగ డి. ఆర్ లు, ఏ. ఆర్.లు ,సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

విశ్వంలో నవోదయ ఉచిత మోడల్ ఎంట్రన్స్ టెస్ట్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి స్థానిక వరదరాజ నగర్ లోని విశ్వం విద్యా సంస్థలలో ఈ నెల 8వ తారీఖున ఉదయం 9:00 గంటలకు ఉచిత జవహర్ నవోదయ విద్యాలయ మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు విశ్వం విద్యాసంస్థల అధినేత మరియూ కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ రెడ్డి తెలియజేశారు. 9వ తరగతి మరియు 11వ తరగతిలో ప్రవేశానికి జాతీయ స్థాయిలో ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహించు ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహించబడుతుంది అని తెలిపారు.ఈ నమూనా పరీక్ష ద్వారా విద్యార్థులు ప్రధాన పరీక్షకు సంసిద్ధం కావడంతో పాటు సబ్జెక్ట్ పరంగా లోపాలను సరిదద్దుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ నమూనా పరీక్షకు ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించిన అవసరం లేదన్నారు, నమూనా పరీక్షకు హాజరయే విద్యార్థులు హాల్ టికెట్ (అడ్మిట్ కార్డ్) జిరాక్స్ కాపీని వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం 8688888802 , / 99399976999 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

ఇంటింటా టిడిపిలో పలువురు యువత చేరిక

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధిలోని బజారు వీధి కట్ట కింద పాల్యం కుమ్మర వీధి చింతల వీధి ప్రాంతాల్లో నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్ల రామచంద్రారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి బాబు శృతి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆరు గారెంటీలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ టిడిపికి ఓటు వేసి గెలిపించుకుంటే ఈ ఆరు గ్యారెంటీలు అమలు కావడం జరుగుతుందని తెలియజేశారు కొమ్మర వీధి చింతల వీధి కట్ట కింద పాలెం లో దాదాపు 100 మంది యువత చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో చేరడం జరిగింది వారందరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం సైనికుల్లా పనిచేయాలని సూచించడం జరిగింది పార్టీ గెలుపు కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని సూచించారు రాష్ట్రంలో దుర్మార్గ పాలను చూసి ప్రజలంతా స్వచ్ఛందంగా టిడిపి పార్టీలోకి రావడం జరుగుతున్నదని అక్రమ కేసులకు భయపడి కొంతమంది టిడిపికి మద్దతు తెలుపుతూ ఎన్నికల సమయంలో అందరూ రోడ్డుపైకి వచ్చి తెలుగుదేశం పార్టీ గెలిపించడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అక్రమ మైనింగ్ ఇసుక దోపిడీ భూ కబ్జాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి తప్ప ఏ ఒక్క అభివృద్ధి పని చేసిన దాఖలాలు లేవన్నారు అలాంటి వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలంటే ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆచూరి బాలాజీ రాయల్ రాజంపేట పార్లమెంట్ తెలుగు యూత్ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు రెడ్డప్ప నాయుడు మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష మండల పార్టీ అధ్యక్షులు మాధవ రెడ్డి నాయకులు సివి రెడ్డి పోలీస్ గిరి రామయ్య శ్రీనివాసులు దేశాధి ప్రకాష్ చాణుక్య డీకే శ్రీనివాసులు గాజుల రమణ ఖలీల్ అహ్మద్ సద్దాం హుస్సేన్ నూరుల్లా షామీర్ ప్రసాద్ స్వామి చంద్రశేఖర్ ప్రసాద్ గంగాధర రెడ్డి శేఖర్ యాదవ్ నియోజకవర్గ సమన్వయకర్త చిన్న రాయల్ పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ రూరల్ అధ్యక్షులు విరుపాక్షి నాయకులు బాలాజీ నాయక్ హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

89 నూతన పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో వెంగముని రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ పీకే ఏం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ బోయకొండ చైర్మన్ నాగరాజు రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి పాల్గొని మండల పరిధిలో నూతనంగా మంజూరైన 89 పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పెన్షన్ దారులను గుర్తించి వారందరికీ పెన్షన్ మంజూరు చేసి మూడు నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు గతంలో ఒక పెన్షన్ కావాలంటే జన్మభూమి కమిటీ సిఫారసు మేరకు పెన్షన్ మంజూరయ్యేదని అలాంటి భేదాభిప్రాయాలు లేకుండా పార్టీలు కచ్చితంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అడిగిమరీ పెన్షన్ మంజూరు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలో పెద్ద మొత్తంలో మా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు ప్రజల అవసరాలు గుర్తించి పని చేసే వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో అండగా నిలవాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి నాయకులు జయరాం రెడ్డి ప్రభాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీసీవై పార్టీ అధినేత భద్రత సిబ్బంది ఇంట్లో పోలీసులు తనిఖీలు

పెద్ద ఎత్తున గోడ గడియారాలు స్వాధీనం!

విశాలాంధ్ర - పుంగనూరు:-భారత చైతన్య యువజన పార్టీ అధినేత బి రామచంద్ర యాదవ్ భద్రత సిబ్బంది ఇండ్లలో మంగళవారం రోజున పుంగనూరు పోలీసులు తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ తనిఖీలలో పెద్ద ఎత్తున గోడ గడియారాలు లభ్యం కావడంతో వాటిని పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది అయితే సోమవారం రాత్రి అన్నమయ్య జిల్లా రామసముద్రం చెక్పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేయగా కంటైనర్ లో పెద్ద మొత్తంలో గోడ గడియారాలు డబ్బింగ్ కావడం జరిగింది కంటైనర్ డ్రైవర్ని విచారించుగా బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్‌గా వారు తెలపడంతో పోలీసులు పుంగనూరు పట్టణం లోని రామచంద్ర యాదవ్ భద్రత సిబ్బంది ఇండ్లలో మంగళవారం తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు వెల్లడించారు.

నిరుద్యోగ యువతీ యువకులకు టూరిజం అండ్ హాస్పిటలిటీ సెక్టార్ నందు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి లోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మ్యానేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ మరియు అప్లైడ్ న్యూట్రిషన్ నందు హౌస్ కీపింగ్ ట్రైనీ మరియు ఫుడ్ అండ్ బేవరేజెస్ సర్వీస్ అసిస్టెంట్ కోర్సులకు సంబంధించి ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించబడును. 1) హౌస్ కీపింగ్ ట్రైనీ (3 నేలలు) 2) ఫుడ్ బేవరేజ్ సర్వీస్ అసిస్టెంట్ (3 నేలలు) అర్హత: 10 పాస్ వయస్సు: 18 - 45 సం//లు ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు "స్కిల్ ఇండియా సర్టిఫికెట్" మరియు ప్రముఖ హోటల్స్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. కావున ఈ నిరుద్యోగ యువతీ యువకులు 11-02-2024 వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోని ఈ సదావకాశాన్ని వినియోగించుకుని తద్వారా ఉపాధి పొందాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తిరుపతి జిల్లా అధికారి ఆర్ లోకనాథం గారు ఒక ప్రకటనలో తెలియజేశారు, మరిన్ని వివరాలకు 8143576866, 9100558006, 996660 1867 ను సంప్రదించగలరు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. రిజిస్ట్రేషన్ లింక్: https://forms. gle/X7nX9YKpVEhoYX6y6 ధన్యవాదములు,ఆర్ లోకనాథం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తిరుపతి జిల్లా.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-తొట్టంబేడు: అంత్యక్రియలకు రూ. 5వేలు ఆర్థికసాయం చేసి జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా తన దాతృత్వం చాటుకున్నారు. తొట్టంబేడు మండలం, జ్ఞానమ్మకండ్రిగలో ఆదెమ్మ (90) అనే వృద్ధురాలు మంగళవారం శివైక్యం చెందారు. ఈ విషయం తెలుసుకున్న వినుత అక్కడకు వెళ్లి ఆదెమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఎత్తుబడుల ఖర్చులకు ఆర్థిక సాయం చేశారు. ఈ పేద కుటుంబానికి జన సేన పార్టీ తరఫున ఇదివరకే ప్రతి నెలా నిత్యా వసర వస్తువులు అందిస్తున్నట్లు వినుత ఈ సందర్బంగా గుర్తు చేశారు.

బంగారమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -కార్వేటి నగరం : కార్వేటి నగరంలోనే గ్రామ దేవత శ్రీ బంగారం ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పుష్పాలతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం మంట కలిసిన వేళ

-కన్న కూతురే తల్లి అని చూడకుండా వృద్ధురాలను వీధిలో పడేసింది

-మదనంబేడు పంచాయతీ చావిడలో బిక్కుబిక్కుమంటున్న వృద్ధురాలు సరోజమ్మ

విశాలాంధ- సత్యవేడు: పదినెలలు మోసి పేగు తెంచుకుని పుట్టిన పిల్లలకు వారియుక్త వయసులో వృద్యాపంలో ఉన్న తల్లిదండ్రుల బాగోగులను చూడడం కొందరు భారంగా పరిగణిస్తున్నారు.పిల్లలు పుట్టింది మొదలు వారి పెంపకము చదువు సంధ్యల విషయంలో తల్లిదండ్రులు ఎంతో కష్టించి కూలి పనులు చేసుకుంటూ కూడా పిల్లలే సర్వస్వం అంటూ బతుకు బండి లాగడం చూస్తూనే ఉన్నాం.అయితే వృద్ధాప్య ఛాయలో ఉన్న తల్లిదండ్రులకు అవసరమైన అన్న పానీయాలను,ఆరోగ్యం విషయాన్ని చూడడంలో పేగు తెంచుకుని పుట్టిన కొందరు పిల్లలు విస్మరించడం చోటు చేసుకుంటున్న సంఘటన అనేకం కనిపిస్తున్నాయి.ఇందులో భాగంగానే తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో పిల్లలు ఉన్న అనాథల బిక్కు బిక్కు మంటూ ఆహారం లేక అలమటిస్తున్న వృద్యాప్యంలో ఉన్న వృద్ధురాలు సరోజమ్మ దుస్థితి ఇది. ఒక్కసారి చదవండి.. మానవతావాదులు స్పందించండి... మదనంబెడు గ్రామంలో నివసిస్తున్న సరోజమ్మకు ప్రస్తుతం వయసు దాదాపు 80 సంవత్సరాలు.సరోజమ్మ భర్త 20 ఏళ్ల క్రితమే చనిపోవడంతో ఇద్దరు పిల్లలను పెంచి పోషించింది.ఈ నేపథ్యంలోనే సరోజమ్మ తన కుమార్తె సంతానంను తమిళనాడు మాదర్ పాకం సమీపంలో రామాపురంలో ఇచ్చింది.ఈ క్రమంలో సరోజమ్మ కుమారుడు కూడా ఐదేళ్ల క్రితమే చనిపోయారు.దీంతో సరోజమ్మకు వృద్యాప్యం మీద పడడంతో ఉన్న0- 80 సెంట్లు సాగు భూమిని తల్లికి మాయమాటలతో అమ్మేసి డబ్బులు తీసుకున్నట్టు స్థానికులు చెబుతు న్నారు.దీంతోపాటు తల్లి నివాసం ఉన్న ఇంటి స్థలాన్ని కూడా వదలకుండా విక్రయించింది.ఈ నేపథ్యంలో గత మూడు నెలలుగా అనారోగ్యంతో వృద్ధురాలు సరోజమ్మ మంచం పట్టింది. గ్రామంలో నివసిస్తున్న బంధువులు మానవతా దృక్పథంతో ఆహారం అందిస్తూ వచ్చారు. అయితే తల్లి పరిస్థితి క్షీణించిన సమాచారాన్ని బంధువులు తెలపడంతో కుమార్తె సంతానం ఇటీవల మదనంబేడు గ్రామానికి చేరుకుని తల్లి సరోజమ్మను రామాపురం తీసుకెళ్ళిపోయింది. అయితే తల్లిని కంటికి రెప్పలా చూడాల్సిన కూతురు బాధ్యతను విస్మరించింది.ఆదివారం నాడు యథావిధిగా కుమార్తె సంతానం తన తల్లి సరోజమ్మను వాహనంలో తీసుకొచ్చి మదనం బేడులో అమ్మేసిన ఇంటి స్థలం ముందు వీధిలోనే పక్కనే ఉన్న ముళ్ళ చాటున పడేసి తాము చూడలేము అంటూ మానవత్వాన్ని మంట కలిపి వెళ్లిపోయారు.గ్రామస్తులు గమనించి సరోజ మ్మను సోమవారం పంచాయతీ గ్రామచావడికి తరలించి బీగాలు వేశారు. ప్రస్తుతం వృద్ధు రాలు సరోజమ్మ పుట్టెడు చెవుడుతో బిక్కుబిక్కుమంటు అన్న పానీయాల కోసం ఎదురుచూ స్తోంది.దీనిపై పోలీస్ అధికారులు, సామాజిక సేవా కార్యకర్తలు స్పందించాల్సి ఉంది.

సత్యవేడులో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నూకతోటి రాజేష్

మార్పు ఉండకపోవచ్చని హైకమాండ్ నుంచి స్పష్టమైన సంకేతాలు

విశాలాంధ్ర- సత్యవేడు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నూకతోటి రాజేష్ బరిలో దిగడం ఖరారుఅయ్యాయి.ఇప్పటికే ఐదురోజుల క్రితం వైయస్ఆర్సీపీ రాష్ట్ర హై కమాండ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నూకతోటి రాజేష్ పేరును అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే.అంతకు మునుపు వైయస్ఆర్సీపీ రాష్ట్ర హైకమాండ్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆదిమూలంను తిరుపతి ఎంపీ స్థానానికి,ఎంపీగా కొనసాగుతున్న డాక్టర్ గురుమూర్తిని సత్యవేడు ఎమ్మెల్యే స్థానానికి పరస్పరం మార్పు చేస్తూ ఇన్చార్జిలుగా ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఎంపీగా పోటీ చేయడానికి ఎమ్మెల్యే ఆదిమూలం సుముఖత చూపకు పోగా ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి స్పష్టం చేశారు.అయినా కూడా ఎంపీగా పోటీ చేయాల్సిందేనని వైఎస్ఆర్సిపి హై కమాండ్ తేల్చి చెప్పడం జరిగింది.అలాగే ఎంపీగా ఉన్న గురుమూర్తి కూడా ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అయిష్టత వ్యక్తం చేసిన చివరకు నియోజకవర్గంలో పర్యటిస్తూ రంగంలోకి దిగారు.అయితే తనకు ఎమ్మెల్యే సీటు రాకుండా రాష్ట్ర మంత్రి పెదవి రామచంద్రారెడ్డి కుట్ర పన్నట్టు అనుకోకుండా ఎమ్మెల్యే ఆదిమూలం మీడియా ముందుకు వచ్చే ధ్వజమెత్తారు. దీంతోపాటు రాష్ట్ర టిడిపి నేతలతో టచ్ లోకి వెళ్లిపోయారు.ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే ఆదిమూలం సంధించిన ఆరోపణలకు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి నేతల ప్రత్యారోపణలు మిన్నంటాయి. దీంతో మళ్లీ ఎంపీ స్థానానికి యథావిధిగా డాక్టర్ గురుమూర్తి, గంగాధర నెల్లూరుకు సంబంధించిన నూకతోటి రాజేష్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు.కానీ రాజేష్ తెరపైకి రావడంతో నియోజకవర్గంలో స్థానిక స్థానికేతర అంశం ప్రచారంలోకి వచ్చింది.ఈ క్రమంలోనే వైయస్ఆర్సీపీలో దాదాపు అన్ని మండలాల నుంచి ఇబ్బడిముబ్బడిగా ఆశావహులు తమకు ఒక అవకాశం ఇచ్చి అసెంబ్లీ సీటు కేటాయిస్తే అభివృద్ధి చేసి చూపుతామని సామాజిక మాధ్యమంలో వార్తలు హల్చల్ చేసింది.అయితే సత్యవేడు అసెంబ్లీ స్థానానికి సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వయంగా తన పేరుకు ఆమోద ముద్ర తెలపడం వల్లే రాష్ట్ర హై కమాండ్ ప్రకటించినట్టు అభ్యర్థి రాజేష్ స్పష్టం చేశారు.కాగా గంగాధర నెల్లూరుకు సంబంధించిన నూకతోటి రాజేష్ దివంగత కుతూలమ్మకు స్వయానా అక్క కుమారుడు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి సమక్షంలో నాలుగేళ్ల క్రితం వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అభ్యర్థి నూక తోటి రాజేష్ ఎంఏ చదువుకొని రాజకీయ కార్యక్రమాలతో పాటు స్వతహాగా వ్యాపారం చేస్తున్నారు.నూక తోటి రాజేష్ను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులు పుష్కలంగా ఉన్నట్టు తెలిసింది.పైగా ఇప్పటికే అభ్యర్థి నూకతోటి రాజేష్ నియోజకవర్గంలోనే వైఎస్ఆర్సిపి కి సంబంధించిన స్థానిక ప్రజాప్రతినిధులతో మంతనాలు జరుపుతూ సమన్వయం చేసుకునే పనిలోపడ్డారు.త్వరలోనే కార్యకర్తల పరిచయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఈ సందర్భంగా అభ్యర్థి నూక తోటి రాజేష్ చెప్పారు.తన అభ్యర్థిత్వంపై పలు అనుమానాలు విడాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు.అలాగే అసెంబ్లీ స్థానానికి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా నూకతోటి రాజేష్ ఎన్నికల పోటీల్లో దిగుతారని హై కమాండ్ నుండి స్పష్టమైన సంకేతాలు వినిపిస్తున్నాయి.

తెలుగుదేశం పార్టీలో పలువురు చేరిక



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశంపార్టీ శ్రీకాళహస్తి నియోజక వర్గం ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సమక్షంలో ఏపీ సీడ్స్ హమాలీ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం టీఎంవీ కండ్రిగ గ్రామస్తులు, ఏపీ సీడ్స్ లో పనిచేసే కూలీలు సుమారు 200 మంది టిడిపిలో చేరారు. వీరిని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏపీ సీడ్స్ కూలీల సంఘం నాయకులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకాళహస్తిలోని ఏపీ సీడ్స్ నందు గతంలో తెలుగు దేశం ప్రభుత్వం నందు 1.20లక్షల క్వింటాళ్ల ధాన్యం వచ్చేదన్నారు. తద్వారా కూలీలకు పుష్కలంగా పని లభించేదన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 16 వేల క్వింటాళ్లు మాత్రమే ధాన్యం రావడంతో కూలీలకు గిట్టుబాటు కావడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్ రెడ్డికి పలుమార్లు తమ సమస్యలు చెప్పిన పట్టించు కోకపోవడంతో, నేడు తాము టిడిపిలో చేరుతున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ విజయానికి తమవంతు కృషి చేస్తామ న్నారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... అధికార ప్రభుత్వం ఆగడాలను బలై పోతున్న శ్రీకాళహస్తిలోని ఏపీ సీడ్స్ కూలీలు, టీఎంవీ కండ్రిగ గ్రామ ప్రజలు తెలుగుదేశంపార్టీలో భారీగా చేరారని... పార్టీలో చేరిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ లో పనిచేసే కూలీలను పర్మినెంట్ చేసే విధంగా కార్యాచరణ చేపడతానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏపీ సీడ్స్ హమాలీ సంఘం గౌరవ సలహాదారులు పి. మునెయ్య, మొద్దు రవి, పి.సహదేవరెడ్డి, సోయింద. ఈశ్వర్ రెడ్డి, కే.హరిబాబురెడ్డి, సి.మోహన్ రెడ్డి, బి.వెంకటేష్ రెడ్డి, కే.గురవారెడ్డి, ఆర్.ముని కృష్ణారెడ్డి, గోపాల్, పి.వరమ్మ, కే.రాధ, రవణమ్మ, చంద్రమ్మ, సరోజమ్మ, జ్యోతి, అమ్ములు, భారతి, రాజేశ్వరి, గీత, జయ, ఉష, కే.మునికృష్ణారెడ్డి, ఆర్.చెంగల్రాయరెడ్డి, కే.మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ అర్చకులకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: టీటీడీ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు శ్రీ వేంకటేశ్వర ఉద్యోగుల శిక్షణ సంస్థ(శ్వేత) ఆధ్వర్యంలో మూడు రోజుల పునశ్చరణ తరగతులు మంగళవారం తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఎస్వీ వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ఆగమాలు సాక్షాత్తు భగవంతుడు ఉపదేశించినవని, అలాంటి ఆగమాల్లో పేర్కొన్న విధంగా ఆలయాల్లో సంప్రదాయబద్ధంగా అర్చకత్వం చేయాలని కోరారు. ఇలాంటి పునశ్చరణ తరగతులు అర్చక వ్యవస్థ పటిష్టానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. శ్వేత సంచాలకులు భూమన్ మాట్లాడుతూ ఇలాంటి పునశ్చరణ తరగతుల ద్వారా అర్చకులు పాండిత్యాన్ని సంపాదించవచ్చ న్నారు. వైఖానస ఆగమంలోని నిగూఢమైన విషయాలను తెలుసుకుని భక్తులు సంతృప్తి చెందేలా అర్చకత్వం చేయాలని కోరారు. ఈ తరగతుల్లో ఆరోగ్య సూత్రాలపై కూడా శిక్షణ ఇస్తామన్నారు. పాంచరాత్ర, శైవాగమ అర్చకులకు కూడా పునశ్చరణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ పూజా కైంకర్యాలు నిష్టతో ఎలా చేయాలనే విషయాలను తెలియజేశారు. కట్టు, బొట్టు సంప్రదా యాలను పాటించి అర్చకులు సమాజంలో ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఇలాంటి పునశ్చరణ తరగతుల ద్వారా అర్చకుల నైపుణ్యం మరింత పెరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వైఖానస ఆగమ సలహాదారు పి.సీతారామాచార్యులు, టీటీడీ ఆలయాల వైఖానస అర్చకులు పాల్గొన్నారు.

25న ఓటు 'విలువ' అనే అంశంపై సదస్సు

ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం జిల్లా మహాసభ

విశాలాంధ్ర – తిరుపతి : ఫిబ్రవరి 25వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు తిరుపతి లో ఓటు ' విలువ ' అనే అంశంపై ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం (అభ్యుదయ వేదిక) ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు డాక్టర్ గురవయ్య, కార్యదర్శి డాక్టర్ ప్రసాద్ తెలిపారు. అభ్యుదయ వేదిక తిరుపతి జిల్లా ముఖ్యుల సమావేశం మంగళవారం తిరుపతి లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.వి.రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. 25వ తేదీ సదస్సు తోపాటు జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించారు. ఈ సదస్సు ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అభ్యుదయ వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, కృష్ణయ్య, గోవిందస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

ఏప్రిల్ తరువాత సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం

నిజమైన ప్రజా సేవకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

వై ఏపీ నీడ్స్ జగన్ ' కార్యక్రమంలో తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర – చంద్రగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2024 ఏప్రిల్ నెలలో చేపట్టనున్న ప్రమాణస్వీకారం రోజున ప్రజలు పెద్ద ఎత్తున పండుగ జరుపుకోనున్నారని తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టి సంక్షేమ ఫలాలు కొనసాగేలా ప్రజలు సంకల్పిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం చంద్రగిరి మండ లంలో పిచ్చినాయుడు పల్లి, రాయలపురం, తొండవాడ, గంగుడుపల్లి, దోర్నకంబాల పంచాయతీలలో తుడా ఛైర్మన్ పర్యటించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని జనసందోహం నడుమ వేడుకగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం లభించింది. ముందుగా ఆయా పంచాయతీలలో పార్టీ జెండా ఆవిష్కించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. జై జగన్ నినాదాలతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హోరెత్తించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు కేటాయించిన నిధుల జాబితా బోర్డ్ ను ఆవిష్కరించారు. తొండ వాడలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనం, దోర్నకంబాల లో రూ.17.50 లక్షలతో నిర్మించిన విలేజ్ క్లినిక్ భవనాన్ని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు "మామా మామా జగన్ మామ చేస్తున్నా.. నీకు వందనం.. బంగారు కొండయ్యా..మా జగన్ మామయ్య" పాటకు చిన్నారులు చేసిన డాన్స్ ఆకట్టుకుంది. విద్య, వైద్యంకు అత్యంత ప్రాధాన్యత.ఘనీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్య, వైద్యం కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులుగా భావించి మెరుగైన విద్యను అందించేందుకు ఉపక్రమించారు. అందుకు నాడు – నేడు పథకం ద్వారా విద్యాలయాల ఆధునీకరణతో కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా మౌలిక వసతులు కల్పించారన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను విద్యార్థుల దరి చేరుస్తున్నారు. అలాగే అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక పేరుతో బడుగు బలహీన వర్గాలకు ఆపన్న హస్తం అందిస్తున్నారని తెలిపారు. గతంలో లేని విధంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకూ ఉచిత చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. పల్లె పల్లెలో ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు, అందుబాటులోకి 108 అంబులెన్స్ లు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మస్తాన్, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగరాజు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధే మొదటి లక్ష్యం

- ఆత్మీయ సదస్సులో ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన మొదటి లక్ష్యమని తిరుపతి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక కొర్లగుంటలో నాయిబ్రాహ్మణులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో, ఎమ్మార్ పల్లెలో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ వారు, గెస్ట్ లైన్ ప్రక్కన రాధేశ్యామ్ అపార్ట్ మెంట్ అసోసియేషన్, జీవకోన శ్రీనగర్ కాలనీ, ఆటోనగర్లో శ్రీవారినగర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో భూమన అభినయ్ పాల్గొని మాట్లాడారు. నాయిబ్రాహ్మణులకు, ఫోటో గ్రాఫర్లకు ఎల్లవేళలా అండగా ఉన్నామని, భవిష్యత్తులో కూడా మీకు ఏ సమస్య వచ్చినా మీ ముందు నిలబడి పరిష్కరిస్తానని మాటిస్తున్నానని అభినయ్ భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో మీ అందరి మద్దతు నాకు ఉండాలి, మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి నన్ను గెలిపిస్తారని అభ్యర్థిస్తున్నాను అని విజ్ఞప్తి చేసారు. తిరుపతి గురించి దేశమంతా మాట్లాడుకోవాలని ప్రతిక్షణం పరితపిస్తున్నానని, ఈ ఐదేళ్లలో తిరుపతిలో జరిగిన అభివృద్ధిని గతంలో ఎప్పుడైనా చూశారా, గత పాలకులు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే చేశారు కానీ నగరాభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శించారు. ఆ నాయకులకు రాజకీయాలు తప్పితే ప్రజల బాగోగులు అవసరం లేదని, కానీ స్థానికుడిగా ఇక్కడే పుట్టి పెరిగిన వాడిగా నేను తిరుపతి అభివృద్ధికి కంకణం కట్టుకున్నానన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమలతో పాటు అభివృద్ధిలో తిరుపతి గురించి దేశమంతా మాట్లాడుకోవాలని ప్రతి క్షణం పరితపిస్తున్నానని, ఇందుకోసమే మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించి ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టామని పేర్కొన్నారు. త్వరలోనే 4వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి క్రైమ్ ఫ్రీ సిటీగా మారుస్తామన్నారు. అలాగే మన యువత స్థానికంగానే ఉపాధి పొందేలా ఐటీ కంపెనీలు తీసుకొచ్చే ప్రణాళికలు రూపొందించడం జరుగుతున్నదన్నారు. ఇవన్నీ జరగాలంటే రాబోయే ఎన్నికల్లో మీరంతా నాకు ఓటు వేసి అండగా నిలవాలని అభ్యర్థిస్తున్నానని భూమన అభినయ్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.

జాతీయస్థాయి కవితల పోటీ

విశాలాంధ్ర -గంగవరం : రానున్న మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో జాతీయస్థాయి కవితల పోటీ నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు తెలిపారు. తెలుగుభాష, సంస్కృతులకు సంబంధించి. 25 పంక్తులు మించకుండా కవితలు, గేయాలు, పద్యాలు ఏవయినా రాసి ఈ నెల 15వ తేదీలోపు పి. తులసినాథం నాయుడు, కళామందిరం, గంగవరం, పలమనేరు చిరు నామాకు ప్రభుత్వ తపాలా ద్వారా మాత్రమే పంపా లన్నారు- బాగా రాసిన 40 మంది కవులను పలమనేరులోని కళామందిరంలో సత్కరిస్తామన్నారు .

సోమల ఎంపీడీవోగా వరప్రసాద్

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం ఎంపీడీవోగా వరప్రసాద్ మంగళ వారం నాడు బాధ్యతలు స్వీకరిం చారు. గతంలో అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని పెనగ లూరు నుండి రాబోవు ఎన్నికల నిమిత్తం సోమల మండలం నకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి ని బదిలీ చేశారు. ఈ. ఓ.ఆర్.డి.లక్ష్మీదేవి, అమస మోహన్, ఎం.పి వి ఈశ్వరయ్య, కందూరు సర్పంచ్ మసూద్ భాష స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలియజేశారు.

బైజూస్ టాబ్స్ బేసిడ్ అసెస్మెంట్ టెస్ట్ నిర్వహణ

విశాలాంధ్ర-పలమనేరు :బైజూస్ టాబ్స్ బేసిడ్ అసెస్మెంట్ టెస్ట్ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలో పది స్కూళ్లను ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా ఎంపికైన పాఠశాలల్లో పలమనేరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల ఒకటి. ఆ పాఠశాలలో మంగళవారం 136 మంది విద్యార్థులకు బైజూస్ కంటెంట్ పై పరీక్షను నిర్వహించారు.ఈ పరీక్ష కరెక్షన్స్ అన్ని ఆన్లైన్ లోనే చేయడం జరుగుతుందనీ .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిఈఓ డిస్టిక్ నోడల్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓలు లీలారాణి, బాల సుందరం, ప్రధానోపాధ్యాయులు లత ,ఉపాధ్యాయులు మరియు ఎం ఆర్ సి స్టాఫ్ గిరిధర్ పాల్గొన్నారు.

వైసీపీ బూత్ కన్వీనర్ కు అభినయ రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: నగరంలోని సంకల్ప ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జీవకోన 193వ బూత్ వైసీపీ కన్వీనర్ శివ శంకర్ ను ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. అలాగే శివ శంకర్ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కార్వేటి నగరం ఎంపీడీవో గా శ్రీధర్ నాయుడు

విశాలాంధ్ర -కార్వేటి నగరం : కార్వేటినగరం మండల ఎంపీడీవో ఒక కేవీ శ్రీధర్ నాయుడు మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. వైయస్సార్ జిల్లా నుండి చిత్తూరు జిల్లా కార్వేటి నగరంకు వచ్చినట్లు ఆయన తెలిపారు.. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తాననితెలియజేశారు. ఎంపీడీవో వెంట సూపరిండెంట్ మోహన్ మురళి యు ఆర్ డి లక్ష్మీపతి తదితరులు ఉన్నారు.

పేద కుటుంబంపై వినుత కోటా ధాతృత్వం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జనసేన ఇన్ఛార్జి వినుత కోటా పేద వృద్ధ కుటుంబంకు ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, జ్ఞానమ్మ కండ్రిగ గ్రామంలో పేద వృద్ధ కుటుంబంలో అవ్వ ఆదెమ్మ (90) శివైక్యం చెందారు. భౌతిక కాయానికి నివాళు లు అర్పించి, పరామర్శించి, ఎత్తుబడుల ఖర్చులకి 5,000 రూపాయలు జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంఛార్జి వినుత కోటా ఆర్థిక సహాయం అందించారు. ఈ పేద కుటుంబానికి జన సేన పార్టీ తరపున ఇదివరకే ప్రతి నెలా నిత్యావసర వస్తువులను వినుత కోటా అందిస్తున్నారు.

రా.. కదలిరా... సభకు భారీగా తరలిన పలమనేరు నాయకులు

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రా... కదలిరా సభకు పలమనేరు నియోజకవర్గము నుంచి పెద్ద ఎత్తున తెలుగుదేశం శ్రేణులు తరలి వెళ్లారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మంగళవారం జరిగిన రా...కదలిరా కార్యక్రమానికిమాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 300లకు పైగా కార్లు 25 బస్సులలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయా మండలాలు, పట్టణ కేంద్రాలలో ముఖ్య నాయకులు పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు.

రాబోయే ఎన్నికలకు

మండల బూత్ కమిటీలను పూర్తి చేయాలి

జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాబోయే ఎన్నికలకు పటిష్టమైన మండల కమిటీలు బూత్ కమిటీలు పూర్తి చేసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప సూచించారు. భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా మహిళామోర్చ జిల్లా కార్యవర్గ సమావేశం, శక్తివందన్ (ఎస్హెచ్జి, ఎన్జిఓ సంపర్క అభియాన్) కార్యక్రమం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సోము.వేదవతి రాయల్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిలుగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, మహిళా మోర్చా రాష్ట్రఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మహిళామోర్చ రాష్ట్ర కార్యదర్శి చాగంటి.శైలజ, జాతీయ కార్యవర్గ సభ్యులు నిషిద రాజు, ఎస్హెచ్జి రాష్ట్ర కో కన్వీనర్ గాలి.పుష్పలత పాల్గొని ప్రసంగించారు. రాబోయే ఎన్నికలకు పటిష్టమైన మండల కమిటీలు బూత్ కమిటీలు పూర్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నరేంద్ర మోడీ మహిళాసాధికారత లక్ష్యంగా పేద మహిళలకు ప్రవేశ పెట్టిన పథకాలని ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ఇవి మహిళా మోర్చా మండల అధ్యక్షులు గ్రామాలలో మహిళలకు పూర్తి స్థాయిలో తీసుకువెళ్లే కార్యక్రమం బాధ్యత వహించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రశ్రీ, అంకమ్మ, దేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంజుల ,సోషల్ మీడియ కన్వీనర్ తేజోవతి, ఉమాసింగ్, మునీశ్వరి, సుశీల, గీతమ్మ, మండల అధ్యక్షులు, తదితర మహిళలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను

విజయవంతం చేద్దాం:డిఈవో

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనక్ వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతానికి ప్రధానోపాధ్యాయులు, పీడీలు, ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఓ డాక్టర్ శేఖర్ అన్నారు. పట్టణంలోని ఆర్బీవిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలాల్లోని ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఈనెల 10, 11తేదీల్లో రెండు రోజులపాటు శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్బీవిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ విజయవంతానికి అవసరమైన కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీలకు విధులను కేటాయించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ భాను ప్రసాద్, సి ఎం ఓ సురేష్ ఎంఈఓ లు భువనేశ్వరి బాలయ్య ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తీరుపై రామచంద్ర యాదవ్ ఆగ్రహం

బీసీవై పార్టీ కార్యకర్తల కిట్లుపై రాద్ధాంతం -రామచంద్ర యాదవ్ ఇంటిపై పోలీసుల దాడి
-చుట్టుపక్కల ఇళ్లు, అనుచరుల, సన్నిహితుల ఇళ్లపై కూడా -కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన కిట్లు సీజ్

విశాలాంధ్ర- పుంగనూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లా పుంగనూరులో బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ నివాసంపై ఇవేళ పోలీసులు దాడులు నిర్వహించారు. ఆయన నివాసంతో పాటు చుట్టుపక్కల ఇళ్లపై, సన్నిహితులు, అనుచరుల ఇళ్లపై కూడా పోలీసులు అక్రమంగా దాడులు చేశారు. పోలీసులు దాడి చేసిన సమయంలో రామచంద్ర యాదవ్ నివాసంలో లేరు. పార్టీ క్యాడర్ కోసం తెప్పించిన కిట్ లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల చర్యలను బీసీ యువజన పార్టీ నేతలు తప్పుబడుతున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో వైసీపీ ఇన్ చార్జి ప్రతి గ్రామంలోనూ వాల్ క్లాక్ లు పంపిణీ చేస్తే పట్టించుకోని పోలీసులు అధికారులు తమ పార్టీ అధినేత కార్యకర్తల కోసం తెప్పించిన కిట్ లను స్వాధీనం చేసుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వైసీపీకి ఒక న్యాయం, బీసీ యువజన పార్టీకి మరొక న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందునే తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. పోలీసులకు ఆర్సీవై హెచ్చరిక..! ఈ ఘటనపై బీసీ యువజన పార్టీ అధినేత బొడె రామచంద్ర యాదవ్ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. గత నాలుగున్నర సంవత్సరాల నుండి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిత్తూరు జిల్లాలో కొంత మంది పోలీసు అధికారులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ లబ్దికోసమే పని చేస్తున్నారని మండిపడ్డారు. పెద్దిరెడ్డి అనుచరులు, గుండాలు చేస్తున్న ఆరాచకాలను కట్టడి చేయడంలో గానీ, ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టడంలో, గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో, భూకబ్జాలను అరికట్టడంలో ఏమాత్రం ప్రయత్నం చేయకపోగా, రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులకు రాజకీయ లబ్దికోసమే డిపార్ట్ మెంట్ లో వారు పని చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేస్తే లిక్కర్ పంచుతున్నామంటూ తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. రైతుల సమస్యలపై పోరాడుతుంటే తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పోలీస్ వ్యవస్థలో ఉన్న కొంత మంది అధికారులు రామచంద్రరెడ్డి రాజకీయ లబ్దికోసం కోసం ఇలా ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఇక్కడ జరుగుతున్న అరాచకాల గురించి పోలీసు ఉన్నతాధికారులు గుర్తించాలని ఆయన కోరారు. మరీ నీచంగా పుంగనూరు పోలీసులు..! పోలీసులు ఈరోజు మరీ నీచానికి దిగజారారని రామచంద్ర యాదవ్ అన్నారు. మెంబర్ షిప్ డ్రైవ్ లో పాల్గొన్న బీసీ యువజన పార్టీ కార్యకర్తలకు కిట్ లు ఇవ్వడానికి పూర్తి రిసీప్ట్ లతో గోడ గడియారాలు తెప్పిస్తే వాటిని తప్పుడు ఆరోపణలతో సీజ్ చేయడం కోసం పోలీసులు వచ్చి వైసీపీ గుండాల్లాగా ప్రవర్తించారని ఆరోపించారు. వారు రామచంద్రారెడ్డికి రాజకీయ లబ్ది చేకూర్చవచ్చని అనుకుంటే పెద్ద మూర్ఖత్వం అవుతుందని అన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడే పోలీసులు తగిన మూల్యం చెల్లించుకునే రోజు వస్తుందని హెచ్చరించారు. వీటిపై తాను న్యాయపోరాటం చేస్తానని, ఇలాంటి పిరికి పంద చర్యలకు వెనుకడుకు వేసే ప్రసక్తి లేదని రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారు.

ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, తుడా ఛైర్మెన్, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి,చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రామ చంద్రాపురం మండలంలో బుధవారం పర్యటించనున్నారని ఇప్పటికే పూర్తయిన ప్రభుత్వ కార్యాలయ సముదాయాన్ని ప్రారంభించనున్నారు అనంతరం"వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సీపీ జెండాను ఆవిష్కరించనున్నారు. పర్యటన వివరాలు ఈ విధంగా ఉంటాయని తెలియజేశారు బుధవారం (07-02-2024) ఉదయం 9 గంటల నుంచి11 గంటల వరకు కట్టక్రింద వెంకటాపురం పంచాయతీలో రాములవారి ఆలయంలో సమీపంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సీపీ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతర సమావేశం.. అల్పాహారం ఏర్పాటు..ఉదయం 11 నుంచి 1 గంటల మధ్య సొరకాయలపాళ్యం సచివాలయం పరిధిలో జెండా ఆవిష్కరణ శ్రీకృష్ణ ఆలయంలో సమావేశం మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల మధ్య నెన్నూరు సచివాలయం పరిధిలో జెండా ఆవిష్కరణ.. సమావేశం.. భోజనం ఏర్పాటుసాయంత్రం 5 నుంచి 7గంటల మధ్య సచివాలయం పరిధిలో జెండా ఆవిష్కరణ.. ధర్మ రాజు ఆలయంలో సమావేశం ఉంటుందని. 8వ తేదీ ఉదయం 9 నుంచి 11 గంటల మధ్య మిట్టకండ్రిగ అంకాలమ్మ ఆలయంలో సమావేశం అనంతరం కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 11 -1 గంటల మధ్య సమావేశం సి కె పల్లి లో 1- 3 గంటల మధ్య సచివాలయంలో జెండా ఆవిష్కరణ సమావేశం నెత్తకుప్పం శ్రీకృష్ణ ఆలయం లో 3- 5 గంటల మధ్య సమావేశం ఆఖరు గా సాయంత్రం 5-7 గంటల మధ్య వినాయక ఆలయం లో సమావేశం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు వల్లేటి డిల్లీ భానుకుమార్ రెడ్డి,మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు ముచ్చేలి భాస్కర్ రెడ్డి, తాతిరెడ్డి వెంకటరెడ్డి ఎంపిటిసి కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు నల్లందుల సుధాకర్ రెడ్డి,శేషాద్రి రెడ్డి, బాబు రెడ్డి, మునికృష్ణారెడ్డి, వెంకటరమణారెడ్డి,సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - గూడూరు : బాబు షూరిటి భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి మంగళవారం టీడీపీ మహిళా నాయకులతో కలిసి పట్టణంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 3వ వార్డు సాదుపేట సెంటర్లో స్థానిక నాయకులు పచ్చవ నరసింహ నాయుడు, తక్కిళ్ల పాటి చంద్ర మౌళి, మైనంపాటి మోహన్, పచ్చవ శ్రీధర్, యాల్ల రమేష్ నాయుడు, రత్నం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలుపుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, బిల్లు చెంచురామయ్య,మస్తాన్ నాయుడు, రవీంద్ర రెడ్డి, జనార్దన్ రెడ్డి, అలీ హుస్సేన్, కోటేశ్వరరావు, మహిళలు మట్టం శ్రావణి రెడ్డి, బత్తిన ప్రమీల, శైలజ, నెలటూరు సుప్రజ, సుధ, లక్ష్మీ, రేవతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన
పూడికతీత పనులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు గాంధీ మున్సిపల్ బిల్డింగ్స్ వద్ద పూడికతీత పనులు రెండోరోజు మంగళవారం కొనసాగాయి. నాలుగేళ్లుగా కాలువలను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంతో పూడిక తీయక దుర్గంధంతో ప్రజలు అవస్థలు పడ్డారు. దీనిని గుర్తించిన కమిషనర్ ఏ. వెంకటేశ్వర్లు దుకాణాల ఎదుట మెట్లను తొలగించి పూడికతీత పనులు వేగవంతం చేశారు. శానిటరీ కార్యదర్శి శ్రీనివాస్ పనులను పర్యవేక్షించారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని పొదల కుంట పల్లి లో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు ను ఎంపీటీసీ .నాగ భూషణం రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు.అంతే కాకుండా ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కె దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయరామ్ కార్యదర్శి ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వే ఫౌండేషన్ సంఘమిత్ర,రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

విద్య, ఉద్యోగ విజయ సోపాన యాత్ర

విశాలాంధ్ర - చౌడేపల్లి :విద్యార్థులందరూ కూడా చాలా చక్కగా చదువుతున్నారు, అంచెలంచెలుగా ఎదుగుతున్నారు కానీ ఉద్యోగం పొందడంలో వెనకబడుతున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ బృహత్తర కార్యక్రమం చేయతలపెట్టింది. గత ఏడాది తిరుపతి జిల్లాలోని సుమారు 11,930 విదార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సంవత్సరం ఈ యాత్ర తిరుపతి జిల్లా నుండి ప్రారంభమై చిత్తూరు, అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాల,కస్తూర్బా పాఠశాల,సాంఘిక సంక్షేమ వసతి గృహాలు,గిరిజన సంక్షేమ వసతి గృహాలలో గల విద్యార్థిని,విద్యార్థులు దశ,దిశా నిర్దేశం కోసం అవగాహన కల్పిస్తూ నేడు చౌడేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చారాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భముగా డాక్టర్ పైడి అంకయ్య మాట్లాడుతూ సంకల్పం గట్టిగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని ఆయన అన్నారు.ఈ సందర్భంగా విధ్యార్థిని విద్యార్థులకు మార్గదర్శి బుక్ లెట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం,ఉపాధ్యాయ బృదం,సిరివెల్ల భాషా ,మునిలక్ష్మమ్మ , ఉత్తరాదిగీత తదితరులు పాల్గొన్నారు.

జిడినెల్లూరు చంద్రబాబు సభ కు భారీ బందోబస్తు

విశాలాంధ్ర- వెదురుకుప్పం: జిడినెల్లూరు మండల కేంద్రం పరిధిలో మంగళవారం నిర్వహించిన టిడిపి అధినేత చంద్రబాబు బహిరంగ సభకు పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈక్రమంలో ఇద్దరు డిఎస్పీ లు,14 మంది సిఐ లు,ఏ ఎస్సై,హెడ్ కానిస్టేబుల్ లు 114 మంది,145 మంది కానిస్టేబుల్ లు,హోమ్ గార్డులు 60 మంది, మహిళా కానిస్టేబుల్‌లు 40 మంది, అలాగే స్పెషల్ పోలీసులు బలగాలు 40 మంది యంత్రాంగం పటిష్ట బందోబస్తు నిర్వహించారు.జిల్లా లో పలుప్రాంతాల నుంచి జనం భారీగా తరలిరావడంతో కొన్ని చోట్ల తోపులాటలు,ట్రాఫిక్ అంతరాయం జరిగింది.ఎట్టికేలకు జిడినెల్లూరు బహిరంగ సభ ప్రశాంతంగా ముగిసింది.

పద్మవిభూషణ్ అవార్డ్ గ్రహీత వెంకయ్య నాయుడును సన్మానించిన కోలా ఆనంద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పద్మవిభూషణ్ అవార్డ్ గ్రహీత వెంకయ్య నాయుడును కోలా ఆనంద్ కుమార్ ఘనంగా సత్క రించారు. దేశ చరిత్రలో తొలి తెలుగు ఉపరాష్ట్రపతిగా సేవలం దించిన ముప్పవరపు వెంకయ్య నాయుడుకి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డు ప్రకటించిన శుభ సందర్బంగా రాష్ట్ర బీజేపీ కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ న్యూ ఢిల్లీలోని వారి నివాసం నందు మర్యాదపూర్వకముగా కలిసి శేషవస్త్రముతో సత్కరించి శ్రీవారి, శ్రీకాళహస్తి స్వామివారి అమ్మవార్ల తీర్థ ప్రసాదములు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు జాతి నిలువెత్తు గౌరవనీయులైన ముప్పవరపు వెంకయ్య నాయుడుకి భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం ప్రకటించిన శు భసందర్భాన శ్రీకాళహస్తి నియోజకవర్గ బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలు తరపున అభినందనలు తెలియచేశారు.

ఓజిలిలో ప్రభుత్వ భూముల ఆక్రమణ

విశాలాంధ్ర - తిరుపతి: ఓజిలి మండలంలో అడ్డు అదుపు లేకుండా ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి అవుతున్నాయి. ఈ భూములను ఆక్రమిస్తున్నది స్థానికులు కాదు వీరు పట్టణలకు చెందిన బడా భూస్వాములు జాతీయ రహదారికి దగ్గర్లో ఉన్న గ్రామాలలో ఎకరా భూమి కోట్ల రూపాయలు పలుకుతుండడంతో ఇతర ప్రాంతానికి చెందిన భూస్వాములకు ఈ భూములపై కన్ను పడింది ప్రైవేటు భూములను కొనుగోలు చేయడం పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించడం సర్వ సాధారణం అయిపోయింది. వీరు ఆక్రమిస్తున్నా ప్రభుత్వ భూములపై నిఘా పెట్టి అక్రమలకు గురికాకుండా కాపాడాల్సిన రెవెన్యూ శాఖ వారు ఈ పని తమది కాదని విధంగా వ్యవహరిస్తున్నారు, మరి కొంతమంది రెవెన్యూ శాఖ వారు అయితే ఆక్రమణదారులకు తొత్తులుగా వ్యవహరిస్తూ వారికి సహరిస్తున్నట్లు పలు గ్రామాల్లో బలంగా ఆరోపణలు ఉన్నాయి. మండలానికి దగ్గర్లో ఉన్న పెదపరియ గ్రామపంచాయతీ పరిధిలో ఒక ప్రైవేట్ కంపెనీ ప్రభుత్వ భూమిని ఆక్రమించి చుట్టూ గోడలు నిర్మిస్తున్నట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఈ భూమిని ప్రభుత్వం ద్వారా అనుమతి తీసుకొని గోడలు నిర్మిస్తున్నారా లేదా అన్న విషయం అధికారులు పరిశీలించి తెలపవలసి ఉంది . అదేవిధంగా పెదపరియ గ్రామపంచాయతీ పరిధిలోని రాచపాలెం గ్రామంలో 40 ఎకరంలు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని మాజీ సర్పంచ్ సునీతమ్మ, పలువురు గ్రామస్తులు తెలియజేశారు. ఈ ఆక్రములపై కొత్తగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ ఎలా స్పందిస్తారో గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.

మున్సిపల్ కమిషనర్ సుడిగాలి తనిఖీలు

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదంపై ఆదేశాలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ మంగళవారం నగరంలో సుడిగాలి తనిఖీలు చేపట్టారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం పాటించని షాపులను మూయించండని కమిషనర్ హెచ్చరికలు జారీ చేసారు. ఈమేరకు మంగళవారం ఉదయం 5 గంటల నుంచే మస్టర్ పాయింట్ల వద్ద పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ వివరాలను, కొన్ని ఏరియాల్లో పారిశుధ్యం, కొన్ని దుఖాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. నగరంలోని 42, 44 మస్టర్ పాయింట్ల వద్ద హాజరు పట్టికను పరిశీలించి సూచనలు చేశారు. ఫిష్ మార్కెట్ నుంచి లీలామహాల్ సర్కిల్, అక్కడి నుంచి కపిలతీర్థం వరకు, అక్కడి నుంచి అలిపిరి వరకు పరిసరా లను పరిశీలించారు. స్కావెంజర్స్ కాలనీ వద్ద ఉన్న జంతు కళేబరాలను పరిశీ లిస్తూ అక్కడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కపిలతీర్థం రోడ్డులో అలిపిరి పోలిస్టేషన్ ప్రక్కన ఉన్న కూల్ డ్రింక్ షాప్ లో నిబందనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న ప్లాస్టిక్ వాడకంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ షాపును సీజ్ చేయమని ఆదేశాలు జారీ చేశారు. కొన్ని షాపుల ముందు ప్లాస్టిక్ గ్లాసులు, చెత్త వ్యర్థాలు ఉండడంతో వారి చేతనే వాటిని శుభ్రం చేయించారు. కొన్ని దుఖా ణాలను పరిశీలిస్తూ సింగిల్ యూజ్ నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అమ్మినా, ఉపయోగించినా జరిమానాలతో బాటు తగు చట్టబద్ద చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచెయ్య పాల్గొన్నారు.

బీజేపీ మాజీ ఎంపీ వర్ధంతి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి బీజేపీ మాజీ ఎంపీ వెంకటస్వామి వర్ధంతిని ఆపార్టీ నాయకులు తిరుపతిలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నేత, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వర్ధంతి జరిగింది. ఆయన మాట్లాడుతూ 1999 ఎన్నికల్లో తిరుపతి పార్లమెంటు స్థానానికి బిజెపి తరఫున వెంకటస్వామి పోటీ చేసి గెలుపొందారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఐదేళ్లపాటు ఎంపీగా విధులను నిర్వహించారని, 2012 సంవత్సరంలో ఆయన అనారో గ్యంతో మృతి చెందారని తెలిపారు. ఆయన వర్ధంతిని పురస్కరించు కొని బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. వెంకటస్వామి తన ఎంపీ నిధులతో తిరుపతిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్, బిజెపి తిరుపతి నార్త్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ నాయుడు, బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు పాటిబండ మురళి, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి మల్లారపు రవిప్రసాద్, బిజెపి తూర్పు మండల ప్రధాన కార్యదర్శి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శాంబోల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అధ్యక్షులుకు నేదురుమల్లి పరామర్శ

విశాలాంధ్ర -బాలాయపల్లి : బాలాయపల్లి పిఏసియస్ సొసైటీ అధ్యక్షులు పల్లంటి రాంబాబు అత్త తాళ్ళూరు సుబ్బమ్మ రెండు రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకొన్న వైసీపీ వెంకటగిరి సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ మంగళవారం ఉదయం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ మండల అధ్యక్షులు, జయంపు సొసైటీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావి రమేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలన పోవాలి ..దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి: సర్పంచ్ సంఘం వైస్ ప్రెసిడెంట్ దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి సర్పంచుల 14వ 15వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచ్ అకౌంట్లో నుంచి వేరే దావ మళ్లించడం ప్రభుత్వ మంచి వైఖరి కాదని శాంతియుతంగా అసెంబ్లీ గేటు వద్ద ధర్నా చేస్తుంటే నీచాతి నీచంగా లాటి చార్జి చేసి గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్లో అరెస్టు చేయడం మంచి పద్ధతి కాదు అని నాగేంద్ర రెడ్డి తెలియజేశారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వంలో సర్పంచ్ నిధులను పక్క దావం మళ్లించడం జరగలేదు ఇటువంటి అసమర్థత పాలన ఒక జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని నాగేందర్ రెడ్డి తెలియజేశారు. అరాచక పాలన పోయి శాంతియుత పాలన రావాలని నాగేందర్ రెడ్డి తెలియజేశారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే సర్పంచి యొక్క నిధులు గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుంది అటువంటి నిధులను పక్కదాము పట్టియటం మంచి పద్ధతి కాదని నాగేందర్ రెడ్డి తెలియజేశారు. వారిని సొంత పూచికత బెయిల్ పై విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలవుకోలు మునేష్, సర్పంచులు పాల్గొన్నారు.

పాలగుంట వద్ద లారీని ఢీకొని ఒకరు మృతి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం చిన్నఈటిపాకం పంచాయతీ పాలగుంట వద్ద వెనుక వైపు నుంచి లారీని ఢీకొని శ్రీనివాసులు రెడ్డి(52) మృతి చెందారు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో ఈ రోడ్డు ప్రమాదం సంభవించింది. వివరాలు ఇలా కొత్తమారికుప్పం పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామానికి చెందిన పాపిరెడ్డి కుమారుడు శ్రీనివాసులు రెడ్డి ద్విచక్రవాహనంపై శ్రీసిటీ వైపు వెళ్తున్నాడు. అదే సందర్భంలో పాలగుంట మలుపు రోడ్డుకు సమీపంలో ముందు పోతున్న లారీని వెనుక వైపు నుంచి ద్విచక్ర వాహనం డి కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనదారుడు శ్రీనివాసన్ రెడ్డి రోడ్డుపై కుప్పకూలాడు. సమీపంలోని గ్రామస్తులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపు శ్రీనివాసులు రెడ్డి మృతి చెందినట్టు స్థానిక ఎస్సై వీరాంజనేయులు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. కాగా మృతి చెందిన శ్రీనివాసులు రెడ్డి శ్రీసిటీలో హోటల్ను నిర్వహిస్తున్నాడు. ఇద్దరు కుమారులు ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసులు రెడ్డి మృతి చెందడం పట్ల కొత్తకండిక గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొండిలైజ్ సహకారంతో కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర -వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, బత్తలవల్లం నందు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొండిలైజ్ సహకారంతో 6, 7, 8 తరగతులకు కబడ్డీ టోర్నమెంట్ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధా నం ,మరియు స్పోర్ట్స్ డ్రెస్సులు ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమనందు,ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరయ్య వ్యాయామ దర్శకులు పవన్ మరియు మ్యాజిక్ బస్సు ప్రాజెక్ట్ స్టేట్ మేనేజర్ కొండపల్లిఆనంద్ రావు , క్లస్టర్ మేనేజర్ పాలకొండ ఆనంద్ కోఆర్డినేటర్ సుమంత్, కోచ్ సతీష్ కుమార్ ,మురళీకృష్ణ ,సందీప్ , కిరణ్ పద్మా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

16న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు ,
జిల్లా సహాయ కార్యదర్శి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి .జనార్ధన్‌లు పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి: కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం, రాష్ట్రం లోని వైయస్సార్ సిపి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 16వ తేదీన దేశవ్యాప్తంగా తలపెట్టిన భారత్ బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రైతు సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు టి .జనార్దన్, పుంగనూరు పట్టణ కార్యదర్శి కే.రామమూర్తి లు చౌడేపల్లి మండల ఎలక్ట్రానిక్ మీడియా పత్రిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని వైఎస్ఆర్సిపి జగన్మోహన్ రెడ్డి మోడీ జోడీలు జట్టుగా ఏర్పడి దేశంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎవరు కూడా సంతోషంగా ఉన్నటు వంటి పరిస్థితి లేదని తీవ్రంగా విమర్శిం చారు.కేంద్రంలో బిజెపి మోడీ అధికారంలోకి రాకము ందు మేము అధికారంలోకి వచ్చాక రైతుల ఆదాయన్ని రెట్టింపు చేస్తామని విదేశాలలో ములుగుతున్న నల్లధనాన్ని తెచ్చి నిరుపేదల బ్యాంక్ అకౌంట్లో ఖాతాలో 15 లక్ష రూపాయలు జమ చేస్తామని, చదువుకున్న యువతి,యువకులకు సంవత్సరానికి రెండు కోట్ల మంది కి ఉద్యోగం కల్పిస్తామని ,నిత్యవసర వస్తువుల ధరలను తగ్గిస్తామని ,పెట్రోల్ ,డీజిల్ ధరలను నియంత్రణ చేపడతా మని, ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ మోడీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోపోవడం దుర్మార్గం అని వాపోయారు కార్మికులు అనేక పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను కార్మిక హక్కులను కాలరాయడమే కాకుండా 44 కోడ్ లుగ ఉన్న చట్టాలను 4 కోడ్ లుగా సవరించి కార్మిక వర్గాన్ని దగా చేశారు.వీధిలో పడేసి సంస్కరణల పేరుతో లక్షలాది ఫ్యాక్టరీలను మూసివేసి కోట్లాది మంది మందికి ఉపాధి లేకుండా చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుం దన్నా రు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తో పాటు విభజన హామీ చట్టాలను అమలు చేస్తా మని, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెప్పినటువంటి బిజెపి మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లోని ఐదు కోట్ల మంది ప్రజల్ని దగా చేసిందని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదు సంవత్సరాల పూర్తి కావస్తున్న నవరత్నాల సంక్షేమం పేరుతో అభివృద్ధిని పక్కనపెట్టి రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి నెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ చిన్న భిన్నం అయిందని వాపోయారు దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితులు వద్ద మేప్పు పొందడానికి దళితుల ఓట్లను దండుకోవడానికి విజయవాడలో 125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం దళితులను మోసం చేయడం కాదా అని సూటిగా ప్రశ్నించారు గత నాలుగున్నర సంవత్సర కాలంలో దళితులపై అనేక దాడులు మానభంగాలు దౌర్జన్యాలు భూకబ్జాలు జరుగుతున్న పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు మరొకసారి ఎన్నికల గెలవడానికి దొంగ ఒట్టుల్లు సృష్టించి దౌర్జన్యంతో రౌడీయిజంతో గెలవడానికి ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పైన అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై 16 న జరిగే భారత్ బంద్ ను జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజల సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని

విజయవంతం చేయండి : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో ఫిబ్రవరి 9న చేపట్టే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వైద్య ఆరోగ్యశాఖ తదితర సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఫిబ్రవరి 9న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రచార పోస్టర్లను తిరువతి మునిసిపల్ కమిషనర్ అదితి సింగ్, తదితర అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ అవగాహన పోస్టర్లను అన్ని గ్రామ సచివాలయం, విద్యా సంస్థలలో, వైద్య శాలల్లో ప్రదర్శించి బాలల లో అవగాహన కల్పించాలని కోరారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం, శౌచాలయానికి వెళ్లి వచ్చాక చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా, పరిశుభ్రతను పాటించడం ద్వారా నులిపురుగుల బారిన పడకుండా నివారించ వచ్చని తెలిపారు.సమా వేశానికి హాజరు కాని అధికా రులకు నోటీస్ లు జారీ చేయాలని ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ శ్రీహరి, అడిషనల్ డిఎంహెచ్ఓ అరుణ సులోచన, డిపిఎంఓ శ్రీనివాస రావు, జిల్లా సర్వైవలెన్స్ అధికారిని తెజేశ్వరి, రాష్ట్రీయ బాల్ స్వస్థ కార్యక్రమం ప్రాజెక్ట్ అధికారిని డాక్టర్ పద్మావతి, రుయా ఆస్పత్రి సూపరింటె ండెంట్ రవిప్రభు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయలక్ష్మి, డిఈఓ వి.శేఖర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపులో చిత్తశుద్ధి ఏమైంది ?

-ఏపీయూడబ్ల్యూజే నేతల సూటి ప్రశ్న

విశాలాంధ్ర - తిరుపతి : జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు చిత్తశుద్ధి ఏమైందనీ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎండీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పి. నరేంద్ర ప్రశ్నించారు. ఈ మేరకు వారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అక్రిడిటేషన్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయి స్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించడంతో అందరూ ఆనందపడ్డారన్నారు. అయితే ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం ప్రభుత్వం విధించిన విధి విధానాలను ఏపీయూడబ్ల్యూజే ఆనాడే వ్యతికేరించిందన్నారు. ఈ నిబంధనలు సడలించి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని తమ యూనియన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందన్నారు. అయితే ఈ నిబంధనలు సడలించకుండానే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల నుంచి దరఖాస్తుకు గడువు విధించిందని వారు పేర్కొన్నారు. సమాచార, పౌరసంబంధాలు శాఖ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. తిరుపతి జిల్లా 600మందికి పైగా దరఖాస్తు చేసుకోగా... అందులో 573మంది దరఖాస్తులు ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం అర్హత కలిగి ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా ధృవీరించారన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసి 20రోజులు దాటినా... తిరుపతి జిల్లాలో స్థల సేకరణ ప్రక్రియ అధికారులు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. ఇళ్ల స్థలాల సేకరణ బాధ్యత ఆర్డీవోలకు అప్పగించారన్నారు. వారు ఈ బాధ్యత తహసీల్దార్లపై వేశారన్నారు. దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియ ముగిసిన తరువాత స్థల సేకరణ, అర్హులను గుర్తించడం కోసం కలెక్టరు అధ్యక్షతన ప్రభుత్వం నియమించిన కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉందన్నారు. అయితే తిరుపతి జిల్లాలో ఈ ప్రక్రియ ఇంతవరకు జరగలేదన్నారు. అధికారులు ఈ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాలేదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సేకరణ కోసం నిధులు కేటాయింపుపై గత నెల 31వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో ఎందుకు చర్చించ లేదని డాక్టర్ ఎండీ ప్రసాద్, పి.నరేంద్ర ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశా ల్లోనైనా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండు చేశారు. ప్రస్తుతం నిర్ణయం తీసుకోకపోతే ఆ తరువాత సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు అందని ద్రాక్షగా మిగిలే ప్రమాదముందని వారు అనుమానం వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల కేటాయింపులో జర్నలిస్టుల 60:40శాతం డబ్బు చెల్లించా లనే నిబంధన ప్రభుత్వం సవరించుకోవాలని వారు డిమాండు చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు సడలించాల న్నారు. జర్నలిస్టుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని నూతనంగా వచ్చిన తిరుపతి కలెక్టరు లక్ష్మీశ చొరవ తీసుకుని ఇళ్ల స్థలాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డాక్టర్ ప్రసాద్, నరేంద్ర కోరారు.

శ్రీ దేశమ్మ తల్లి ఆలయ మహా కుంభాబిషేక మహెూత్సవంలో మంత్రి రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా నగరి పట్టణం టి.ఆర్.కండ్రిగ గ్రామంలో నేత్ర ప్రదాయని క్షేత్రమైన శ్రీ దేశమ్మ దేవస్థానం ఆలయ పునరుద్ధరణ, జీర్ణోద్ధారణ రజిత అష్టబంధన కుంభాభిషేక మహెూత్సవం రెండవ రోజు సందర్భంగా మంగళవారం ఆలయంలో జరిగిన విశేష పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.దేశమ్మ ఆలయంలో మంగళవారం జరిగిన దీక్ష ప్రకరణం, యాగశాల సంస్కారం, మహాధ్వజ స్థాపనం , అఖండ దీప ప్రజ్వలనం కార్యక్రమాలలో పాల్గొన్నారు. మంత్రికి ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు పూర్ణ కుంభ స్వాగతం పలికి, అమ్మవారి దర్శనానంతరం ప్రసాదాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ , ఆలయ అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం హిమాచలప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జైరాం సింగ్ ఠాగూర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు గరిగిపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు దక్షిణ గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. జైరాం సింగ్ ఠాకూర్ మొదట కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం బయట జైరాం సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ... అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్టతో దేశంలో సనాతన ధర్మం పూర్తిస్థాయిలో విస్తరిస్తుందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందజేయాలని కోరారు. రామయ్య ప్రాణప్రతిష్ట అనంతరం ప్రతి ఒక్కరూ దేశంలోని ప్రధాన ఆలయాలను దర్శించుకుంటున్నారని... అందులో భాగంగా తాను కూడా తిరుమల వెంకటేశ్వర స్వామి, శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నానన్నారు. దేశంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీవీ అమరనాథ్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, వాసు యాదవ్ , పుణ్యం డిల్లీ కుమార్ , కన్నా వెంకటేశ్వర్లు, యువ మోర్చ అద్యక్షులు భరత్ నాయుడు, చందు రాయల్, రాజ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, డక్కిలి, దొరవారిసత్రం, తడ, సూళ్ళూరుపేట రూరల్,గూడూరు రూరల్,
వెంకటగిరి రూరల్, నగరి, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, పెనుమూరు,
ఎస్.ఆర్.పురం, చిత్తూరు రూరల్, పలమనేరు రూరల్, గుడుపల్లి, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134